



# సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 30 సెప్టెంబర్ 2025


# 'త్రిష'కు జెడ్పీ చైర్మన్ పీఠం ఖాయమేనా...!

## కలిసిరానున్న రిజర్వేషన్
## చౌటకూరు, మునిపల్లి జడ్పీ స్థానం నుంచి పోటీ?



**అందోలు మేజర్ న్యూస్:**

సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని ఎస్సికి రిజర్వు చేయడంతో అందరి దృష్టి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ కూతురు, సీడీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిలారపు త్రిష రాజనర్సింహపై పడింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తన తండ్రి గెలుపులో కీలకపాత్ర పోషించారనడంలో సందేహంలేదు. ఎన్నికలకు ఆరు నెలల ముందే నియోజకవర్గంలోని యువతను ప్రోత్సహిస్తూ పల్లె పల్లెకు త్రిశమ్మ అన్న కార్యక్రమంలో ప్రతి గ్రామానికి వెళ్లి పేద ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఫౌండేషన్ ద్వారా అప్పటికప్పుడు ఆర్థికంగా సహాయాన్ని అందిస్తూ ముందుకు కదిలారు. ఎన్నికల్లో ఇది చాలా కలిసి వచ్చింది. ఎన్నికలకు ముందే దామోదర్ రాజనర్సింహ గెలుపు ఖాయమైనట్లుగా పరిస్థితులను తీసుకురావడంలో ఆమె కృషియేనని చెప్పవచ్చు. గతంలో దామోదర్ రాజనర్సింహ సతీమణి పద్మిణి రాజకీయాల పట్ల ఆసక్తి చూపినా ప్రస్తుతం స్తబ్దతగా ఉంటూ తన కూతురు త్రిశను ప్రోత్సహిస్తుంది.

మీనాక్షి నటరాజన్ దృష్టిని ఆకర్షించిన త్రిష................

జనహిత పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా అందోలు నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా నిర్వహించిన సభలో త్రిషకు మాట్లాడే అవకాశం రావడంతో ఆమె పేరు చెప్పగానే కార్యకర్తలు కేరింతలు కొడుతూ త్రిష..త్రిష అంటూ నినాదాలు చేయడంతో వేదికపై ఉన్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు

మిగతా 2 లో..

# తెలంగాణ సాంస్కృతిక చిహ్నం బతుకమ్మ

## పూలతో పూసిన పండుగ బతుకమ్మ...
## పూలను ఆడపిల్లల ఆనందం బతుకమ్మ సంబరాలు...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణ పరిధిలోని సాకి చెరువు కట్టపై బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి,దసద్దుల బతుకమ్మ సంబరాలు పటాన్చెరులో అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటపాటలతో మహిళలు ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... పూలను పూజించే అరుదైన పండుగ, తెలంగాణ సాంప్రదాయాలకు చిన్నం బతుకమ్మ పండుగ, అని ఆయన కొనియాడారు. బతుకమ్మతో ఒకటైన తెలంగాణ తల్లి తెలంగాణ సాంస్కృతిక రంగురంగుల పూలతో బతుకమ్మ పండుగ సంబరాలు పటాన్చెరులో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జానపద గీతాలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, బిత్తిరి సత్తి సాంస్కృతిక తెలంగాణ సాంప్రదాయాల గీతాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబురాలు భారతి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి గారు హాజరై, స్థానిక మహిళలు, విద్యార్థులు, వృద్ధులతో కలిసి బతుకమ్మ ఆడి పండుగ శోభను మరింత పెంచారు. ఆర్.ఆర్. నగర్, ఎల్.ఐ.జి కాలనీ, బొంబాయి కాలనీ, మాక్ సొసైటీ, బి.డి.ఎల్ కాలనీ, అన్నమయ్య ఎంక్లేవ్,

మిగతా 2 లో..

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

## ఎంసిసి కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలి.
## ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721
## కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..**

.జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో



మిగతా 2 లో..

# స్థానిక ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు

## స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లను పరిశీలిన -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**కౌడిపల్లి మేజర్ న్యూస్ :**

మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు

ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు రాష్ట్ర

మిగతా 2 లో..

# 'త్రిష'కు జెడ్పీ చైర్మన్ పీఠం ఖాయమేనా...!

(మొదటి పేజీ తరువాయి..)




ప్రసిడెంట్ జగ్గారెడ్డిలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసారు. మంత్రి దామోదర్ వారసురాలుగా బహిరంగంగానే వారు మాట్లాడడంపై రాజకీయంగా మంచి భవిష్యత్తు ఉందన్న చర్చ జరిగింది. అంతలోనే జిల్లాకు ముఖ్యమైన పదవుల్లో ఒక్కటైన జిల్లాపరిషత్ పీఠం ఎస్సీలకు కెటాయించడం కలిసొచ్చే అంశంగా మారింది.

**మూడవ సారి అందోలుకు జడ్పీ పీఠం దక్కేనా?**

2009వ సంవత్సరంలో అందోలు నియోజకవర్గం టేక్మాల్ మండల జడ్పీటీసీగా ఎన్నికైన బాలయ్య, 2018లో నియోజకవర్గం పరిధిలోని పుల్కల్ మండల జడ్పీటీసీగా ఎన్నికైన మాజీ ఎంపి మాణిక్‌రెడ్డి మరదలు మంజుశ్రీ జైపాల్‌రెడ్డిలు జడ్పీ చైర్మన్‌గా భాద్యతలను నిర్వహించారు. మూడవ సారి అందోలు నియోజకవర్గానికి చైర్మన్ పదవి దక్కుతుందా అన్న విషయమై చర్చ జరుగుతుంది. ఒకవేళ త్రిష జడ్పీ చైర్మన్ పదవిని తనకే కావాలని భావిస్తే మంత్రి దామోదర్ రాజనర్సింహ అధిష్టాన వర్గాన్ని ఒప్పించేందుకు వెనకడుగు వేయకపోవచ్చు.

# స్థానిక ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు



(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో సరైన వసతులు కల్పించాలన్నారు. అధికారులను మహాత్మ జ్యోతిబా పాఠశాలలో ఉన్న గదులు, సెక్యూరిటీ, మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటించాలి

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.**

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సోమవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికలతో పాటు, గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని



తెలిపారు.సంగారెడ్డి జిల్లా లో 25 జెడ్.పీ.టీ.సీ, 261 ఎం.పీ.టీ.సీ స్థానాలకు రెండు విడతలలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.అదేవిధంగా జిల్లా లో మొత్తం 613 గ్రామ పంచాయతీలకు గాను తొలి విడతలో 334 జీ.పీలు , 2872 వార్డులు , రెండవ విడతలో 279 జీ.పీలు ,2498 వార్డులో ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి మలివిడత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉందని, షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన దృష్ట్యా పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని, ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలతో కట్టుదిట్టమైన నిఘాను కొనసాగిస్తామని అన్నారు. వీ.సీ అనంతరం కలెక్టర్ పి ప్రావీణ్య ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ , ఆర్ డిఓలు .ఎంపిడిఓలు తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు . రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలలు గట్టి నిఘా ఏర్పాటుచేయాలని అన్నారు .ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికలను సాఫీగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ విధులు బాధ్యతతో కూడుకుని ఉన్నందున ఎంతో అప్రమత్తంగా పని చేయాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. ఏవైనా సందేహాలు ఉంటే పై స్థాయి అధికారులను సంప్రదించి ముందుగానే నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణలో పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలు ఒకేసారి జరుగుతున్న దృష్ట్యా, తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , ఆర్ డిఓలు .ఎంపిడిఓలు తహశీల్దార్ల అధికారులు పాల్గొన్నారు



# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి..)

నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ౹- రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ, శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని అన్నారు ఈ నేపథ్యంలో నేటి నుంచే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) అమల్లోకి వస్తుందని, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీ రాజ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లలో తగిన వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఎంపీపీలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు స్థానిక స్థాయిలో ఎంసిసి అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి ఎన్నికల సామగ్రి, సిబ్బంది, రవాణా తదితర ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో స్థానిక ఎన్నికల సమాచారం కోసం తెలుసు కోవడానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ లో ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు, సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా ఈ హెల్ప్ లైన్ ద్వారా వెంటనే సమాచారం తెలుసుకోవచ్చానని అన్నారు . కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకి రెడ్డి ,అదనపు జడ్పీసీఈఓ స్వప్న ,డి పి ఓ సాయిబాబా, జిల్లా స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

ఎంఐజి సర్కిల్ ఆఫీస్, ఎఫ్ పార్క్, ఈ పార్క్, బి పార్క్ లలో జరిగిన బతుకమ్మ సంబురాల్లో ఆమె పాల్గొని అందరితో కలిసి పూలపండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా సింధు ఆదర్శ్ రెడ్డి గారు మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని, సాంప్రదాయాలు, ఆచారాలు మన సంస్కృతిని నిలబెడతాయని అన్నారు. సమాజం సకల వర్గాలు కలిసికట్టుగా బతుకమ్మ ఆడి ఐక్యతకు నిదర్శనం చూపుతున్నాయని ఆమె అభినందించారు.

## పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం బోనస్ ఇవ్వాలి.

**సంగారెడ్డి మేజర్ న్యూస్**



పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు "బోనస్ చట్టం" వర్తింపజేసి 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు మానిక్ డిమాండ్ చేశారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ డీసీఎల్ రవీందర్ రెడ్డి కి సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల్లోపనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వాలని 1965 బోనస్ చట్టం ఉన్న అనేక పరిశ్రమల్లో చెల్లించడం లేదని కానీ అనేక పరిశ్రమల్లో బోనస్ కాంట్రాక్టు కార్మికులకు చెల్లించడం లేదని అన్నారు. చట్టం ప్రకారం కనీస బోనస్ 8.33 శాతం ఇవ్వాలని, దానిని 20 శాతం వరకు కార్మికులకు బోనస్ చెల్లించవచ్చుని చట్టం చెపుతున్న కార్మికులకు ఇవ్వడం లేదని అన్నారు. జిల్లాలో భారీ మధ్యతర పరిశ్రమలు ఎపిప్టోరియా (అరబిందో), న్యూ ల్యాండ్, ఎంఎస్ఎన్, మైలాన్, గ్లాండ్ ఫార్మా, ఆల్ఫా, కేజేఎస్, రిజ్ ఇండియా, ఆజాది, ఎంటార్ ఇంజనీరింగ్, సెన్సా కోర్, బ్రిలియంట్ ఒప్తమాస్, అంతేయా ఫార్మా, ఎంఆర్ఎఫ్, హెట్రో డ్రగ్స్, లీ ఫార్మా, ఎస్ఎంఎస్, ఏషియన్ పెయింట్ , జెకె పెన్నార్, మొదలగు పరిశ్రమల్లో వందలాది కార్మికులు పనిచేస్తున్నారని కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. 1965 బోనస్ చట్టం ప్రకారం కార్మికులకు అందరికీ 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు బోనస్ చెల్లించాలని, బోనస్ చెల్లించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. కార్మికులంతా ఐక్యంగా పోరాడి బోనస్ సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజయ్య దత్తు అర్జున్ తదితరులు పాల్గొన్నారు

# సరస్వతీ దేవి గా ముమ్మదేవి అమ్మవారు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

దేవి నవరాత్రులలో భాగంగా సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లోని ముమ్మదేవి అమ్మవారు సోమవారం సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు,భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ చందానగర్ ఆధ్వర్యంలో 2కె వాకథాన్

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



చందానగర్, 29 సెప్టెంబర్ 2025:ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ చందానగర్ ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా 2కే వాకథాన్ ను కూడా మెడికవర్ హాస్పిటల్స్ చందానగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అదేవిధంగా రూ .999/- ప్యాకేజీని డాక్టర్ జి. జగన్నాథ్ - ఆర్సీ పురం ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డాక్టర్ రవీంద్ర ఏ - ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, యూనిట్ హెడ్ మల్లేష్ ప్రారంభించారు.ఈ ప్యాకేజీలో ఎకో, లిపిడ్ ప్రొఫైల్, క్రియాటినిన్, (రాండమ్ బ్లడ్ షుగర్) మరియు కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి.



# ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్ అన్నారు. ఇందులో భాగంగానే స్థానిక ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రమైన న్యాల్కల్ రైతు వేదికలో పీవో, ఏపీఓలకు శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పిఓ, ఏపిఓలకు పాత్ర కీలకమని, అందుకు నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది పకడ్బందీగా పని చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం చేయరాదన్నారు. అలాగే ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. మండలంలోని రేజింతల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ తరగతి నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణ తరగతి లో ఎంఈఓ మారుతి రావు, 83మంది ప్రెసిడింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఒడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

## పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రామచంద్రపురంలో ఘనంగా ఓబన్న విగ్రహం ఆవిష్కరణ





**రామచంద్రాపురం మేజర్ న్యూస్**

భావి తరాలకు ఒడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని పటాన్చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీలో వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సిపాయిల తిరుగుబాటుకు ముందు స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తో కలిసి బ్రిటీష్ సేనలపైన వీరోచిత పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి ఓబన్న అని కొనియాడారు. అతని త్యాగాలను భావితరాలకు అందించే లక్ష్యంతో విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ జైపాల్, వడ్డె సంఘం అధ్యక్షులు లింగయ్య, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, పెద్ద రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక కుంకుమార్చనలు...



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్దశంకరంపేట లోని గడికోటలో సోమవారం మహిళలు అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు చేశారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చారణలతో మహిళలు సామూహికంగా గడికోట అమ్మవారి మంటపంలో మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు.. అమ్మవారి మహిళలు ప్రత్యేకంగా ఓడిబియ్యం సమర్పించడంతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. గడికోటలో.. గంగపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. భవాని కమాన్ మండపాల వద్ద భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో చేపట్టారు.. ఈ కార్యక్రమంలో గడికోట ఉత్సవ సమితి బాధ్యులు. ఆయా మండపాల నిర్వహకులు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# కోహెడ తహసిల్దార్ గా చంద్రశేఖర్

**సిద్ధిపేట ప్రతినిధి/కోహెడ మేజర్ న్యూస్ :**




మండల తహసిల్దార్ గా పంపరి చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసిల్దార్ మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్ తొగుట మండలానికి బదిలీ పై వెళ్లారు. బెజ్జంకి లో పనిచేసిన చంద్రశేఖర్ కోహెడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,రెవెన్యూ పరిధిలో సమస్యలను పరిష్కరించి శక్తి వంచన లేకుండా సేవలందిస్తానన్నారు.

# వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు.....

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్....**



తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే సద్దుల బతుకమ్మ సంబరాలు కుకునూరుపల్లి మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఎంగిలి పువ్వులతో బతుకమ్మ ప్రారంభమై 9వ రోజున సోమవారం మహిళలు యువతులు తీరక పూలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి ప్రధాన వేదికల వద్ద రామాలయం వేపచెట్టు ఆంజనేయస్వామి ఎల్లమ్మ టెంపుల్ గంగపుత్ర కమిటీ హాల్ పోచమ్మ గుడి వద్ద అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. రైతు వేదిక వద్ద ఊరువాడ వేదిక చేసుకుని డీజే ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకొని లక్ష్మీ చెరువు వద్ద బతుకమ్మలను నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహ అవసరం

## టీఓటీలు ఎ.మాణయ్య, భూమయ్య జోగిపేటలో ఎన్నికల అధికారులకు శిక్షణ తరగతులు




**అందోల్, మేజర్ న్యూస్:**

ఎన్నికల నిర్వహణలో పాల్గొంటున్న అధికారులు పారదర్శకంగా, ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహనతో శిక్షణ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని విధులు నిర్వహించాలని శిక్షణ అధికారి టిఓటిలు, మాణయ్య, భూమయ్యలు తెలిపారు. ఎన్నికల నిర్వహణపై అందోలు మండల కేంద్రం జోగిపేట డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిసైడింగ్ అధికారుల (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు (ఎపిఓ) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అందోలు యంపిడిఓ రాజేష్ శిక్షణను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రిసైడింగ్ అధికారులుగా నియామకం కాబడిన అందోలు మండలంలోని ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో మొదటి విడత ఎన్నికల శిక్షణలో భాగంగా గ్రామ పంచాయతీ రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఎన్నికల షెడ్యూల్ నేడు ప్రకటించడం జరిగిందని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో విధులు నిర్వహించబోయే అధికారులకు నిర్లక్ష్యం పనికిరాదని, పోలింగ్ ముందు, తర్వాత అధికారులుగా నిర్వర్తించాల్సిన పాత్ర, బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ నిర్వహణ, సమర్పించే వివిధ పత్రాల విషయంలో పూర్తి అవగాహన అవసరమని అన్నారు. ప్రిసైడింగ్ అధికారులుగా, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులుగా నియమింపబడిన వారికి శిక్షణ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి. రమాదేవి, యంపిఓ సోంనారాయణ, యంఇఓ బి.కృష్ణ, ట్రేనర్ ఆఫ్ ట్రైనీ (టీఓటీ) పి.భూమయ్య, ఎ.మాణయ్య, తదితరులు హాజరైనారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**కల్హేర్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన మల్లొడ్డి వసంత బిబిపేట్ గ్రామానికి చెందిన అనుషమ్మ, ఎర్ర మరియమ్మ మరియు దేవనపల్లి గ్రామానికి చెందిన పెంటపోయిన రుక్మిణి పెంటపోయిన నాగమణికి సోమవారం కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లొడ్డి తుకారం పోచయ్య లబ్ధిదారులు తదితర నాయకులు పాల్గొన్నారు



## దుర్గామాత స్వాములకు బిక్ష ఏర్పాటు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలో దుర్గామాత దీక్ష తీసుకున్న స్వాములకు సోమవారం గ్రామానికి చెందిన గందె లింగమూర్తి,లత, స్వగృహంలో అన్నదాన బీక్షను స్వాములకు అందించారు. దుర్గ మాత స్వాములకు అన్న బిక్ష ను అందించిన కుటుంబానికి దుర్గమ్మ అనుగ్రహం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు తుమ్మలి రమేష్, కోశాధికారి బజార్ చిన్న తిరుమల్ గౌడ్, సదాశివలింగం,రంజిత్ గౌడ్, నాయిని లక్ష్మణ్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,కొండేరు ప్రభాకర్,చీకోటి వెంకటేశం, చంద్రకాంత్ గౌడ్,నవీన్,శివ, విగ్నేష్,ప్రశాంత్, దుర్గామాత స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రుల వేడుకలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 21వ వార్షికోత్సవం యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పురోహితులు విశ్వేశ్వర శర్మ మాట్లాడుతూ కౌండిన్య యూత్ అసోసియేషన్ వారి 21 వార్షికోత్సవంలో భాగంగా దేవీ శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా దశావతారం సెట్టింగ్ తో పాటు ప్రతిరోజూ నిత్య అన్నదానం కార్యక్రమం కొనసాగుతుంది. అలాగే అమ్మవారి ఊరేగింపుతో పాటు పల్లకి సేవ,గణపతి హోమం, శాండీ హోమం,బోనాలు, చప్పన్ బోగ్, తెప్పోత్సవం, దీపారాధన, కుంకుమ అర్చన, భరతనాట్యం సేవ, వంటి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో విశేషంగా జరిపించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం దేవి శరన్నవరాత్రులను గౌడ సంఘం, కౌండిన్య యూత్ అసోసియేషన్ సభ్యులు,నస్కల్ గ్రామస్థులు చురుకుగా పాలుపంచుకుని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని వారి వారి కుటుంబ సభ్యులకు ఆ దుర్గమ్మ వారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య యూత్ అసోసియేషన్ గౌడ సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన మాజీ ఎంపీటీసీ మాధవరెడ్డి



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు లేని సందర్భంగా దృష్టిలో ఉంచుకొని నిజాంపూర్ మాజీ ఎంపిటిసి సొంత డబ్బుతో పదిమంది పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడం చాలా బాధాకరమని, అందువల్ల తన సొంత డబ్బుతో పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గ భవాని నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజలు

**మునిపల్లి,సూర్య మేజర్ న్యూస్ :**



మునిపల్లి మండలం ఖమ్మం పల్లి గ్రామంలో నవరాత్రులు సందర్భంగా దుర్గ భవాని మాతకు ప్రతి రోజు ఒక రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సరస్వతి దేవి రూపంలో అమ్మవారిని భక్తులకు దర్శించుకున్నారు. అంతకుముందు మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్, మొగిలి గుండ్ల కృష్ణమూర్తి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పల్లెలకు కాంతులు..

### వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్న అధికారులు

**న్యాల్కల్. సూర్య మేజర్ న్యూస్ :**

దసరా పండుగ వచ్చిందంటే చాలు.. పల్లెలన్నీ విద్యుత్ దీపాలతో కాంతులు విరజిమ్మనున్నాయి. ఇందులో భాగంగానే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రమైన న్యాల్కల్ తోపాటు ఆయా గ్రామాల్లో వీధి దీపాలను పంచాయతీ కార్యదర్శులు, స్పెషలాఫీసర్లు ఏర్పాటు చేస్తున్నారు. కాగా దసరా పండుగ అన్ని వర్గాలకు అతి పెద్ద పండుగ కావడంతో సంబురాలు జరుపుకునేందుకు ఇబ్బందులు ఉండేందుకు వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే గ్రామాల్లో మురికి కాలువలు తీయించి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లారు. అధికారుల పని తీరు పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తొమ్మిదవ రోజైన ఆశ్వీయుజ అష్టమి(దుర్గాష్టమి)వేళ సోమవారం నాడు గుమ్మడి ఆకులను తంబాలంలో పరిచి తంగేడు, గునుగు, గడ్డి, కట్లపూలు, బంతి చామంతి, మందార, తదితర పూలతో తొమ్మిది ఎత్తుల్లో(దొంతరల్లో) బతుకమ్మను పేర్చారు. పెద్ద బతుకమ్మకు తోడు చిన్న బతుకమ్మ పేర్చి చిన్న బతుకమ్మపై గుమ్మడి పువ్వులోని అండాశయాన్ని గౌరమ్మగా పెట్టారు. దీని పక్కనే తమలపాకులలో పసుపుతో చేసిన గౌరమ్మను ఉంచి పూజలు చేశారు. మలీద ముద్దలు(లడ్డూలు), ఐదు రకాల సద్దులను బతుకమ్మకు నివేదించారు. అనంతరం బతుకమ్మలను ఆయా గ్రామాల కూడళ్లలో పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు లయబద్ధంగా కొడుతూ ఆది సందడి చేశారు. అనంతరం బతుకమ్మలను గ్రామాలలోని చెరువు వద్దకు తీసుకెళ్లి అక్కడ ఆడిన అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జనం చేసే ముందు బతుకమ్మలపై పసుపు గౌరమ్మను తీసుకుని మహిళలు ఒకరికి ఒక్కరు వాయినం అందించుకున్నారు. తమ వెంట తెచ్చుకున్న మలీద ముద్దలతో పాటు పెరుగన్నం సద్ది, చింతపండు పులిహోర సద్ది, నిమ్మకాయల పులిహోర సద్ది, కొబ్బరి తురుము సద్ది, నువ్వుల పొడి కలిపిన సద్ది అయిదు రకాల సద్దులను పంచుకుని ఆరగించారు. తిరిగి పాటలు పాడుతూ ఇళ్లకు చేరుకున్నారు.

# అమ్మవారి సన్నిధిలో ఘనంగా సన్మానం



**సిద్ధిపేట ప్రతినిధి/ దుబ్బాక ,మేజర్ న్యూస్.......**

మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామంలో వెలసిన శ్రీ రేణుకామాత అమ్మవారిని సోమవారం రోజున సూర్య దినపత్రిక జిల్లా ప్రతినిధి సత్తు మహిపాల్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు ఎల్పుల మహేష్ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి చిత్ర పటాన్ని బహుకరించారు. ప్రతి యేట అమ్మవారిని దర్శించుకోవడం వల్ల కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారు దర్శనమిస్తున్నారని సన్మాన గ్రహీత సంతోషం వ్యక్తం చేసారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ 1950 సంవత్సరంలో చందిరి రత్నమ్మ తన ఇంటి నిర్మాణం కోసం కట్టెలు తీసుకొని రావడానికి హుస్నాబాద్ వెళ్లి వస్తున్న క్రమంలో మార్గ మధ్యంలో చిన్న పాప వలె తనతో పాటు ఎడ్ల బండిపై తన ఇంటికి వచ్చి దేవుని గదిలో పసుపు ,కుంకుమ గవ్వల రూపేణ అదృశ్యంకాగా రత్నమ్మ శివసత్తులను పిలిచి అడుగగా తనతో వచ్చినది ఎల్లమ్మగా తెలుసుకొని తన పొలం వద్ద ఉన్న పుట్ట దగ్గర ఎల్లమ్మ రాతి విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించినట్లు పూర్వీకులు చెప్పినట్లు తెలిపారు. కాలక్రమేణ 1961 – 62 సంవత్సరంలో రాతి విగ్రహ స్థానంలో ప్రస్తుతం దర్శనమిస్తున్న ఎల్లమ్మ విగ్రహాన్ని పునః ప్రతిష్టించి ఆలయ నిర్మాణం చేసి స్వంత ఖర్చులతో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి వరుసగా ఐదు సార్లు ఎల్లమ్మ సిద్ధోగం జరిపించినట్లు చెప్పారు. ఇలా రత్నమ్మతో తన ఇంటిలోకి వచ్చిన ఎల్లమ్మ ప్రస్తుతం కోరిన కోర్కెలు తీర్చే శ్రీ మహా రేణుక ఎల్లమ్మ దేవిగా విరాజిల్లుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ రేణుక మాత ఆలయ కమిటీ క్యాషియర్ కొంద్ర యాదగిరి, బతుకమ్మ టీవీ స్టాఫర్ గడ్డం స్వామి, వాచ్మెన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులు

# వేగంగా పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్.....హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి/ కొముురవెల్లి, మేజర్ న్యూస్.....**

జిల్లా పాలనాధికారి హైమావతిని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయ కార్యనిర్వాహణాధికారి టంకశాల వెంకటేష్ సోమవారం రోజున కలిసి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు 50 గదుల సత్ర నిర్మాణం క్యూ కాంప్లెక్స్ నిర్మాణం ప్రస్తుత వర్క్ ప్రోగ్రెస్ మరియు నూతనంగా నిర్మించే 100 సత్రం గురించి తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు. కొముురవెల్లి దేవాలయాన్ని సందర్శిస్తానని అన్నారు.

## ఇన్నోవేటివ్ టీచర్స్ అవార్డుకు ఎంపికైన డాక్టర్ ఏం డి సాదత్ అలీ. టీచర్ నరేష్.




**దుబ్బాక మేజర్ న్యూస్:**

జటాధర ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ( జెట్) ఆధ్వర్యంలో ఇన్నోవేటివ్ టీచర్ అవార్డ్ ప్రధానం హరిహర కళాభవన్ లో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ అవార్డుకు కదులుచున్న ప్రయోగశాల సింపుల్ టాస్క్ గ్రేట్ కాన్సెప్ట్ ప్రయోగాలతో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సైన్స్ విభాగంలో క్రియాశీలకంగా పని చేస్తూ అదేవిధంగా విద్యార్థులకు కౌన్సిలర్ గా సేవలందిస్తూ విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని సైన్స్ వైఖరిని స్వచ్ఛందంగా పెంపొందించుటకు గాను తన పాఠశాల విద్యార్థులతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులకు ప్రయోగాత్మక బోధనను అందిస్తున్న దుబ్బాక మండల పరిధిలోని ధర్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ బోధిస్తున్న డాక్టర్ ఎండి సాదత్ అలీని ఎంపిక చేయడం జరిగిందని సంస్థ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. తెలుగు సాహిత్యం పట్ల కవితలు మొదలగున్న అంశాల పట్ల మెరుగు నరేష్ పీజీటీ తెలుగు తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేట ఎన్నికయ్యారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వింగ్ కమాండర్ ఆంటోనీ చేతుల మీదుగా రూపాయలు ఐదువేల నగదు తో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎంపికైన ఉపాధ్యాయుల బృందము పాల్గొన్నారు.



## దేవి త్రిరాత్రోత్సవాలకు అంకురార్పణ

**సిద్ధిపేట ప్రతినిధి/కొముురవెల్లి, మేజర్ న్యూస్**

కొమరవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో దేవి త్రిరాత్రోత్సవాలకు సోమవారం రోజున అంకురార్పణ చేయండం జరిగింది. అగ్రోదగం, గణపతి పూజతో ప్రారంభం చేసి మంటపదేవత ఆరాధన కలశస్థాపన అమ్మవారికి విశేషంగా చతుష్షష్ట్యుపచార మహా పూజ అనంతరం మహాగణపతి లక్ష్మీ గణపతి మంటప దేవత హవనము ,మహా సరస్వతి హెూమము ,మహా మంగళహారతి మహా మంత్రపుష్ప సమర్పణ చేశారు. అనంతరం భక్తులకి తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ స్థానాచారి మల్లయ్య దంపతులు ,కార్యనిర్వహణాధికారి వెంకటేష్,ప్రధానార్చకులు మల్లికార్జున్ , ఎఈవో శ్రీనివాస్ ,ధర్మకర్తలు లింగంపల్లి శ్రీనివాస్ ,మోహన్ రెడ్డి ,అంజిరెడ్డి ,పర్యవేక్షకులు శ్రీరాములు తో పాటు అర్చకులు, ఒగ్గు పూజారులు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు తీరొక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను గ్రామాలలోని ప్రధాన కూడల్లవద్ద ఏర్పాటు చేసి సాంప్రదాయ ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకలకు గ్రామాలలో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సతీమణి పులిమామిడి మమత



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డు నందు సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని పులిమామిడి మమత తమ వార్డు సభ్యులందరితో కలిసి బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకును నేర్పేదని, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగు రంగుల పూలను ఒకే దగ్గర చేర్చి తయారు చేసే పూల పండుగ అని తెలియజేశారు. దసరా నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు బతుకమ్మలను పేర్చి మహిళలందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో, కోలాటాలతో బతుకమ్మ సంబురాలను కన్నుల పండుగగా జరుపుకుంటామని వారు తెలియజేశారు. చివరి రోజున పెద్ద ఎత్తున సద్దులబతుకమ్మలను తయారు చేసి చెరువుల దగ్గరకు తీసుకొని వెళ్లి గౌరమ్మను పసుపుతో తయారుచేసి బతుకమ్మలో అమర్చి బతుకమ్మలను ఆడి తదుపరి, మహిళలందరిని సంతోషంగా, చల్లంగా చూడమని, పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ మళ్ళీ వచ్చే ఏడాది రమ్మని సంతోషంగా ఆ బతుకమ్మలను చెరువులో నిమర్జనం చేస్తామని పులిమామిడి మమత పత్రికా ముఖంగా తెలియపరిచారు. ఇట్టి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆడపడుచులందరికి వారు బతుకమ్మ శు భాకాంక్షలు తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో తన కుమార్తె పులిమామిడి మాధవి, స్వరూప, అరుణ, తాలెల్మ రాణి, విజయ, వైట్ల అపర్ణ, లక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు.

# వరల్డ్ హార్ట్ డే ను ఘనంగా నిర్వహించిన ప్రైడ్ హార్ట్ హాస్పిటల్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



ప్రజలకు అవగాహన లేక యుక్త వయసులోనే గుండెజబ్బున బారిన పడుతున్నారని ప్రైడ్ హార్ట్ ఇన్స్టిట్యూట్ డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. సోమవారం నాడు వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రైడ్ హార్ట్ ఇన్స్టిట్యూట్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 3కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ కరోనా తర్వాత యుక్త వయసులోనే హార్ట్ ఎటాక్ లు దేశంలో ఎక్కువ అయ్యాయని అన్నారు. మనుషులు ఫిజికల్ యాక్టివ్ యాక్టివిటీ తక్కువయ్యాయని బిపి, షుగర్ కంట్రోల్ లేకుండా పోతున్నాయి అన్నారు. ప్రతి ఒక్కరూ ఫిజికల్ యాక్టివిటీ రోజులో కనీసం 30 నిమిషాలు అయినా చేయాలని అలా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. మానసిక ఒత్తిడి వల్ల కూడా గుండెకి సంబంధించిన వ్యాధులు వస్తాయి అన్నారు. అందరూ ప్రశాంతంగా సంతోషంగా ఉండాలని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కూన వేణు, జావీద్ అలీ,డాక్టర్లు, సీఈఓ అభిలాష్, మేనేజింగ్ డైరెక్టర్ నిహార్ బాబు, నరేష్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబరాలు...

**రామయంపేట మేజర్ న్యూస్**



రామాయంపేట మండలం పరిధిలోని అన్ని గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబరాలు సోమవారం ఘనంగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు కొనసాగిన బతుకమ్మ ఉత్సవాలు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై, సద్దుల బతుకమ్మతో ముగిసాయి.గ్రామ చావడిలో తొమ్మిది రకాల పువ్వులతో అందంగా పేర్చిన బతుకమ్మలను మహిళలు పెద్ద ఎత్తున సమర్పించారు. గౌరమ్మగా కొలిచే బతుకమ్మ చుట్టూ వలయాలు కట్టి సాంప్రదాయ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిసిపోయింది.స్థానిక చెరువులో బతుకమ్మ నిమజ్జనం చేయనున్నామని మహిళలు తెలిపారు. బతుకమ్మ ఆటలతో కాట్రియాల గ్రామం కళకళలాడగా, పల్లెటూరి సాంప్రదాయం మరోసారి ప్రతిఫలించింది.బతుకమ్మ పండుగ ప్రత్యేకత ఏమిటంటే ప్రకృతితో అనుబంధం కలిగిన పూల పండుగ కావడం. వసంతం రాబోయే ఈ శరన్నవరాత్రి సమయంలో పువ్వులతో చేసే ఈ పూజలు మహిళా శక్తి ప్రతీకగా నిలుస్తాయి. సమాజంలో ఐక్యతను పెంపొందించే ఈ ఉత్సవం, తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది.బతుకమ్మ అంటే తెలంగాణ సంస్కృతి సారథి.తొమ్మిది రోజుల పూల పండుగ ఎంగిలిపూలతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగి సాయి.పల్లెల్లోనూ పట్టణాల్లోనూ మహిళలే ప్రధాన పాత్రపోచిచారు ఈ కార్య క్రమంలో మహిళా పెద్ద సంఖ్య లోపాలుగొన్నారు

# నేడు బొల్లారంలో విద్యుత్ అంతరాయం

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని విద్యుత్ శాఖ ఏడిఈ మాధవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి సబ్ స్టేషన్ లో పరిధిలో గల విద్యుత్ మరమ్మత్తుల నేపథ్యంలో పారిశ్రామికవాడలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు పారిశ్రామికవేత్తలు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేటలో సోమవారం సద్దుల బతుకమ్మ %+తీశీషెవతీఎ% ఘనంగా జరిగాయి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పట్టణంలోని మహిళలు పాల్గొని బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు అపర్ణ శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించే పూల పండగ బతుకమ్మని మహిళల అత్యంత ఇష్టంగా చేసుకునే పండగ బతుకమ్మని అన్నారు ఈ వేడుకల్లో సదాశివపేట పట్టణ మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రొసీడింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు.




**వట్పల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక యందు సోమవారం నాడు ప్రొసీడింగ్ ఆఫీసర్లకు శిక్షణ తరగతులు నిర్వహించినారు. 20 25, సర్పంచ్, జెడ్పిటిసి ,ఎంపిటిసి, ఎలక్షన్స్ ఎలా నిర్వహించాలనే అంశాలపై, శిక్షణ ఇచ్చినట్టు ఎంపీడీవో అంజయ్య తెలిపినారు. తులసిరామ్ రాథోడ్, శ్రీనివాస్, శివరాం, శిక్షణ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సత్యనారాయణ ఎంపీడీవో అంజయ్య, ఎం పి ఓ కాజా నసీరుద్దీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి మండలం ఫసల్ వాది గ్రామంలో పట్నం మాణిక్యం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున ఈ బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఆటపాటలతో గ్రామాన్ని ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో పట్నం రవితేజ మధు, సాయిభాష గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# శ్రీ సరస్వతి దేవిగా వనదుర్గమ్మ...

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ప్రసిద్ధి చెందిన పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఏడవ రోజు సోమవారం నాడు వనదుర్గామాతను శ్రీ సరస్వతి దేవి రూపంలో, తెలుపు చీర, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో ఉన్న గోకుల్ షెడ్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు కొనసాగిస్తూ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తున్నారు. ప్రతిరోజు నిత్యాన్నదానం కొనసాగుతుంది. ఆయా కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు శ్రీ దుర్గ దేవిగా వన దుర్గమ్మ దర్శనం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగ ఎనిమిదవ రోజైన సోమవారం వనదుర్గామాత శ్రీ దుర్గాదేవి రూపంలో ఎరుపు రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు బతుకమ్మ ఆటపాటలతో దద్దరిల్లిన గ్రామాలు



**న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్:**

న్యాల్కల్ లో పాటు పలు గ్రామాల పరిధిలో సోమవారం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో వివిధ ఆకృతులలో బతుకమ్మలను తయారుచేసి పూజలు చేశారు. ఇంటి ముందు వేసిన ముగ్గులో బతుకమ్మలను ఉంచి పాటలు పాడారు. అనంతరం ప్రధాన కూడళ్ల వద్ద భారీగా మహిళలతో కలిసి చిత్తుచిత్తుల బొమ్మ అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయా చెరువులలో బతుకమ్మలను పూజించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసి మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో , మహిళలు, యువతులు, చిన్నారులు, పాలుగోన్నారు...



# ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు





**కొల్చారం మేజర్ న్యూస్**

కొల్చారం మండలం లో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఎనిమిదవ రోజు కావడంతో కొల్చారం లోని శివాలయం లోని దుర్గ భవాని శక్తి స్వరూపిణి అవతారంలో భాగంగా సరస్వతి దేవి అవతారంలో అమ్మవారిని పూజించుకున్న భక్తులు భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు సోమవారం శ్రీ సరస్వతి దేవీ పూజలో పాల్వంచ సంతోషి రాజేందర్ గౌడ్ కొల్చారం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి చేత కొల్చారం వేద పండితులు శ్రీనివాస్ శర్మ పూజలు జరిపించి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందుకున్నారు పూజా కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులకు చిన్నపిల్లలకు బుక్స్ పెన్స్ పంపిణీ చేశారు అనంతరం అమ్మవారి సన్నిధిలో దుర్గ భవాని కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన వితరణలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్ గంగసాని రాజిరెడ్డి ముత్యం రఘు తమ్మలి సంతోష్ చిన్న రాములు అశోక్ గౌడ్ ముత్యం ప్రవీణ్ కుమార్ చెన్నయ్య ఆరుగొండ అశోక్ పాంౘ మనోహర్ దుర్గ ప్రసాద్ గౌడ్ అఖిల్ పట్లూరి నర్సింలు సంజీవరావు సాయి అరుణ్ పెద్దపురం అశోక్ రమేష్ శివ గౌడ్ భాస్కర్ చౌదరి గారి సంతోష్ దుర్గ భవాని కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్థానిక వెంకట్ రెడ్డి నగర్ లో అమ్మవారి మండపం వద్ద నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులతో కలిసి భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నరసింహ, వెంకటేష్, గోపి, మధు, వెంకీ, విక్కీ, సురేష్, భాను, సాయి, ఆశీష్, నిర్వాహకులు, మహిళా భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, అన్నదాన కార్యక్రమం.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని గట్టుపల్లి, షాహిద్ నగర్ ,గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చింతాకి సంగారెడ్డి, హేమలత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. గ్రామస్తులంతా ఈ కార్యక్రమంలో ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని, భవాని మాతకు పూజలు నిర్వహించి ఒడిబియ్యం, చీర, సారెలు సమర్పించినారు. భవాని మాతాకీ జై, మాత మాత దుర్గామాత అనే నినాదాలతో ,గుడి ప్రాంతమంతా మారుమ్రోగింది. అన్నదాత సుఖీభవ ,అని దీవించినారు ,ఇట్టి కార్యక్రమంలో గ్రామ చిన్న పెద్దలు అందరూ పాల్గొన్నారు.



# అతిగా వాడితే అనర్థమేనట..!

జీలకర్రను మసాలాగా ఉపయోగిస్తారు. ఇది కేవలం మసాలా దినుసు మాత్రమే కాదు, ఆరోగ్యానికి ఒక ఔషధ నిధి అంటున్నారు ఆయుర్వేద నిపుణులు. జీలకర్రను సరైన మొత్తంలో తీసుకోవడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది అనేక అనారోగ్యాలు, వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. జీలకర్ర తినడం వల్ల కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉంటాయి. కాబట్టి, జీలకర్ర అతి వినియోగం వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ ఏంటో తప్పక తెలుసుకోండి..ప్రతి ఇంట్లోనూ జీలకర్రను తప్పనిసరిగా ఉపయోగిస్తారు. ప్రతి వంటకం పోపులో జీలకర్రను వాడటం వల్ల ఆహారం రుచి మారుతుంది. రుచిని పెంచడమే కాకుండా, జీలకర్రను ఉపయోగించడం వల్ల మనకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఆయుర్వేదంలో జీలకర్ర ఒక ముఖ్యమైన ఔషధంగా పరిగణించబడుతుంది. జీలకర్ర చాలా ఉపయోగకరమైన మసాలా దినుసు. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం మరియు ఇనుము వంటి ఖనిజాలు కనిపిస్తాయి. జీలకర్రలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, కొవ్వు, విటమిన్లు మరియు ఫైబర్ కూడా ఉంటాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అలాగే, కొన్ని నష్టాలు కూడా ఉన్నాయి. అలెర్జీ: జీలకర్ర తినడం వల్ల కొంతమందికి దురద, చర్మంపై దద్దుర్లు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. అలాంటి వారు జీలకర్రను తినకూడదు. వారికి జీలకర్ర అంటే అలెర్జీ ఉండవచ్చు.అధిక రక్తంలో చక్కెర తగ్గింపు: జీలకర్రను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. హైపోగ్లైసీమియా లేదా తక్కువ రక్తంలో చక్కెరతో బాధపడేవారు జీలకర్రను తినకూడదు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అధికంగా తగ్గిస్తుంది.గర్భస్రావం ప్రమాదం: గర్భిణీ స్త్రీలు పెద్ద పరిమాణంలో జీలకర్రను తినకూడదు.

# అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





**జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం ,**

గడ్డపోతారం, బొల్లారం మున్సిపాలిటీలతో పాటు పలు గ్రామాల పరిధిలో సోమవారం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో వివిధ ఆకృతులలో బతుకమ్మలను తయారుచేసి పూజలు చేశారు. ఇంటి ముందు వేసిన ముగ్గులో బతుకమ్మలను ఉంచి పాటలు పాడారు. అనంతరం ప్రధాన కూడళ్ల వద్ద భారీగా పోగైన మహిళలతో కలిసి చిత్తుచిత్తుల బొమ్మ అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయా చెరువులలో బతుకమ్మలను పూజించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసి మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు కిషన్ , తిరుపతి ,మహిళలు, యువతులు, చిన్నారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**మర్కుక్ మేజర్ న్యూస్:**

మర్కుక్ మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తొమ్మిదవ రోజైన సోమవారం నాడు గుమ్మడి ఆకులను తంబాలంలో గుమ్మడి ఆకులు పరిచి,తంగేడు, గునుగు, బంతి,చామంతి, మందార, తదితర పూలతో బతుకమ్మను పేర్చారు. పెద్ద బతుకమ్మకు తోడు చిన్న బతుకమ్మ పేర్చి చిన్న బతుకమ్మపై గౌరమ్మ ను పెట్టారు. మలీద ముద్దలు, ఐదు రకాల సద్దులను బతుకమ్మకు నివేదించారు. అనంతరం బతుకమ్మలనుఆయా గ్రామాల కూడళ్లలో పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ ఆడారు .అనంతరం బతుకమ్మలను గ్రామాలలోని చెరువు వద్దకు తీసుకెళ్లి అక్కడ ఆడిన అనంతరం చెరువుల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జనం చేసే ముందు బతుకమ్మలపై పసుపు గౌరమ్మను తీసుకుని మహిళలు ఒకరికి ఒక్కరు వాయినం అందించుకున్నారు. తమ వెంట తెచ్చుకున్న మలీద ముద్దలతో పాటు పెరుగన్నం సద్ది, చింతపండు పులిహోర సద్ది, నిమ్మకాయల పులిహోర సద్ది, కొబ్బరి నువ్వుల పొడి కలిపిన సద్ది అయిదు రకాల సద్దులను పంచుకుని తిన్నారు తిన్నారు పాటలు పాడుతూ ఇళ్లకు చేరుకున్నారు.



## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు....



**చేర్యాల మేజర్ న్యూస్....**

చేర్యాల మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మహిళలు తీరోక్క పువ్వులతో పేర్చిన బతుకమ్మలను గ్రామాలలోని ప్రధాన కూడల్లవద్ద ఏర్పాటు చేసి సాంప్రదాయ ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకలకు గ్రామాలలో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులపై శిక్షణా కార్యక్రమం

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఎన్నికల శిక్షణ సిబ్బందికి శిక్షకులు మల్లేష్ ఎన్నికల విధులపై సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో 120 మంది ఉపాధ్యాయులకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధులను కూలంకషంగా వివరించి శిక్షణ కల్పించారు. ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల విధులకు తప్పకుండా హాజరవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ కుమారస్వామి సూపరిండెంట్ రఘు హెచ్ఎంలు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు బతుకమ్మ ఆటపాటలతో దద్దరిల్లిన గ్రామాలు



**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం , గడ్డపోతారం, బొల్లారం మున్సిపాలిటీలతో పాటు పలు గ్రామాల పరిధిలో సోమవారం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా సద్దుల బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు రంగురంగుల పూలతో వివిధ ఆకృతులలో బతుకమ్మలను తయారుచేసి పూజలు చేశారు. ఇంటి ముందు వేసిన ముగ్గులో బతుకమ్మలను ఉంచి పాటలు పాడారు. అనంతరం ప్రధాన కూడళ్ల వద్ద భారీగా పోగైన మహిళలతో కలిసి చిత్తుచిత్తుల బొమ్మ అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయా చెరువులలో బతుకమ్మలను పూజించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేసి మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు కిషన్ , తిరుపతి , మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతులు, చిన్నారులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్వో నర్సింలు, పోలీస్ సిబ్బంది, సిఐ ఎం.రవీందర్ రెడ్డి, స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి బైపాస్ లో గల లలిత హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి డాక్టర్ లలిత ఆధ్వర్యంలో హాస్పిటల్ సిబ్బంది మహిళలు బతుకమ్మను పేర్చి హాస్పిటల్ ముందు రంగవల్లులతో తీర్చిదిద్ది బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ బతుకమ్మ సంబరాలలో హాస్పిటల్ వైద్యులు సిబ్బంది మహిళలు ఆటపాటలతో సంబరాలు ఘనంగా జరిపారు.

## సద్దుల బతుకమ్మ సంబరాలు.....

**కునూరుపల్లి,మేజర్ న్యూస్....**

తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు అడ్డంపట్టే సద్దుల బతుకమ్మ సంబరాలు కుకునూరుపల్లి మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఎంగిలి పువ్వులతో బతుకమ్మ ప్రారంభమై 9వ రోజున సోమవారం మహిళలు యువతులు తీరక పూలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా మహిళలు సాంప్రదాయ వస్త్రాలు ధరించి ప్రధాన వేదికల వద్ద రామాలయం వేపచెట్టు ఆంజనేయస్వామి ఎల్లమ్మ టెంపుల్ గంగపుత్ర కమిటీ హాల్ పోచమ్మ గుడి వద్ద అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. రైతు వేదిక వద్ద ఊరువాడ వేదిక చేసుకుని డీజే ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకొని లక్ష్మీ చెరువు వద్ద బతుకమ్మలను నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

